# బైరాగి

శ్రీమతి చివుకుల లక్ష్మీ పున్నయ్య

అతడు ఒడ్డు పొడుగుగల వ్యక్తి ధరించిన కావిగుడ్డలు పెరిగియున్న గెడ్డం అతన్ని బైరాగిగా రూపొందించినా అతని వాలకం చూస్తే భగవన్నామ స్మరణకాని, కపటసన్యాసుల కుండే వేషాలుకాని కనుపించవు గుబురుగా పెరిగియున్న ఆ వటవృక్షంక్రింద కూర్చొని ఎప్పుడూ ఏదో ఆలోచనా నిమగ్నుడై యుండేవాడు అనేకులు వేదాంత సంబంధమైన చర్చలకని లేదా వీభూతి మంత్రాక్షితలకని వెళ్ళి పలుకరించాలని ప్రయత్నించేవారు కాని వాళ్ళతో పల్లెత్తి మాట్లాడేవాడు కాడు దినమున కొక్కసారి మధూకరమెత్తి భోంచేస్తూ అమాయకులైన రైతులు గొడ్లకాపరులతో మాత్రము యిష్టము వచ్చినప్పుడు మాట్లాడుతూ కాలక్షేపం చేసేవాడు అలాగ సంవత్సరాలు పర్యంతం గడచిపోతున్నవి.

రాత్రి సరిగ్గా 12 గంటలయేసరికి అమృత మయమైన గానమును ప్రారంభించేవాడు ఆగానవాహినిలో తన జీవితంలోని అనేక తరంగాలను దీనాతి దీనంగా వివరించేవాడు కాని ఆయర్ధరాత్రి సమయంలో నిర్జన ప్రదేశంలో ఆగానమును వినేవాళ్ళు పశుపక్ష్యాదులు తప్ప మరెవ్వరుండేవారుకారు ఇలా కొంతకాలం గడిచేటప్పటికి చుట్టు ప్రక్కల నున్నవారికి ఆ బైరాగి పుట్టు పూర్వోత్తరాలను తెలుసుకోవాలని ప్రయత్నించ సాగారు చాటు మాటులుగా నుండి అతని గాన సుధమూలంగా అతడు సంఘము పేరుతో తల్లి దండ్రులచే ద్రోహానికి, అన్యాయానికి గురియైనవాడనియు, తన ఏకాకి జీవితానికి సంఘం యొక్క క్రూరస్వభావమే కారణమని తెలిసికో గలిగారు కాని కొంతకాలానికి ఆ బైరాగి ఆ ప్రదేశాన్ని వదిలివేసి మరొకచోటుకు వెళ్ళాడు

సావిత్రి, రామారావు మేనత్త మేనమామ బిడ్డలు సావిత్రికి 8 సంవత్సరముల వయస్సుప్పుడు బొమ్మల పెళ్ళిళ్ళలాగ బంధుమిత్రులమధ్య రామారావుతో వివాహం జరిగింది. కాని రెండుమూడు సంవత్సరములు గడిచినవి రామారావు తల్లి తన కుమారునకు కట్న కానుకలిచ్చే గొప్ప సంబంధము దొరక లేదనే కొరతతో కుమారుని మళ్ళీపెళ్ళికి ప్రోత్సహించడం మొదలు పెట్టింది రామారావు ఎంతోచెప్పి చూచాడుకానితల్లి. మొండిపట్టు విడువ లేదు ఒకరోజు అర్ధరాత్రి సమయాన ఎవరితోను చెప్పకుండా దేశాంతరము వెళ్ళిపోయాడు ఎక్కడెక్కడనో వెదకించారు కాని ఆచూకీ దొరకిందికాదు

సావిత్రి క్రమంగా యవ్వనవతి యయింది అమాయకత్వంతో ఉట్టిపడే విశాలనేత్రాలు, గుండ్రని ముఖము, తీర్చిదిద్దిన అంగసౌష్టవముతో అప్సరసగా రూపొందించినవి దానికితోడు సద్గుణసంపన్నురాలయినా ఆనాటి కామె దురదృష్టవంతురాలు

వివాహమయి 10 సంవత్సరము లయినది, పెండ్లి నాటి దివ్య స్మరణతో కాలం గడపడం తప్ప భర్తకు దూరమయి పోయింది ఏనాటికయినా తిరిగి వస్తాడని ఆశతోనే సావిత్రి జీవయాత్ర సాగిస్తున్నది తల్లిదండ్రులు తమ అల్లుడు పరారి అయిపోయాడని విచారంతో మనస్సులో కుములుతున్నా పైకి మాత్రం సావిత్రి నిస్పృహ, నిరుత్సాహములకు గురిగాకుండా పైకి విచారమును వెలిబుచ్చేవారుకారు అయినా యీడువచ్చిన పిల్ల కావడం వలన అప్పుడప్పుడు తన్ను గురించి తల్లిదండ్రులు పడే మానసిక బాధ సావిత్రికి అర్ధమగుతూనేయుండేది.

తెల్లవారితే ఏదోపండుగ ఇంట్లో ప్రతివారు ఎంతో ఉత్సాహంగా నున్నారు కాని సావిత్రి ముఖంలో మాత్రము, నిరాశాపూరితమైన విషాదఛాయలు తాండవిస్తున్నవి సావిత్రిలోని మార్పును తల్లిదండ్రులు గుర్తించి ఎంత ఉత్సాహ పరచాలని ప్రయత్నించినా లాభం లేకపోయింది అస్తమిస్తున్న సూర్యుని చూస్తూ అరుగుమీద కూర్చొని గొణుగు కొంటూ లేచి వెళ్ళిపోయింది,

అది అర్ధరాత్రి సమయం ఇంటిల్లిపాది గాఢ నిద్రలో నున్నారు చీకటిలో కన్నుపొడుచుకున్నా కనుపించుట లేదు మెల్లగా అడుగులో అడుగువేసుకుంటూ వేసియున్న

తలుపులదగ్గరకు వెళ్ళింది సావిత్రి "ఇంతకంటె నీ జీవితానికి గత్యంతరములేదు" అన్నట్లు అంతర్వాణి ధ్వనించింది తలుపులు తెరిచి గాడాంధకారమైన చీకటయినా మినుకు మినుకు మని వెలిగే నక్షత్రాల కాంతి సహాయంతో తన ప్రయాణం సాగించింది.

ఊరు బైటికి రాగానే కుక్కలు అరుస్తూ ఆమె మీదికి దూకినవి సమీపమున నున్న చెట్టుక్రింద పండుకొని యున్న బైరాగి అటార్తుగా లేచి చేతనున్న కర్రతో కుక్కలను పారత్రోలాడు ముసుగులో నున్న ఆ స్త్రీ వ్యక్తి కృతజ్ఞతా పూర్వకంగా తల వంచుకొని ఒక నిమిషము నిలువబడి ముందుకు రెండడుగులు ప్రయాణము సాగించింది

"ఎవరుతల్లీ ! నీవు?— ఈ అర్ధరాత్రి సమయాన బయలుదేరావు ఒంటరిగా ఎక్కడికి" అని ఆ బైరాగి అడిగాడు.

ఆమె పలుకలేదు బైరాగికి అనుమానం వేసింది కొంతం బిగ్గరగా "ఈ గాడాంధకారంలో ఒంటరిగా పోవడం క్షేమకరంకాదు ఇంటికి పో తల్లీ ! నేను కావాలంటే యింటిదాకావచ్చి దిగబెడతాను" అని అన్నాడు

"క్షమించండి బాబూ ! నే నింక జీవించ దలుచుకోలేదు కాబట్టే నా జీవిత యాత్రను అంతం చేసుకోడానికి బయలుదేరాను" అన్నది ముసుగులోని వ్యక్తి.

"ఆ! ఎందుకేమిటి తల్లీ? అభ్యంతరం లేకపోతే నీవెవరో చెప్పు"

"నేనా— సావిత్రి నా పేరు నా జీవితంలో మరేమీ ఆశలు లేవు కాబట్టి నే నీ మార్గం పట్టాను"

"ఏమిటి ! సావిత్రియా ! నారాయణగారి కుమార్తెవేనా"

"అవును"

"సావిత్రీ ! తల యెత్తి చూడు— నేను రామారావును—వచ్చాను"

ఆనాడు పండుగ అత్యంత ఆనందోత్సాహంతో గడిచిపోయింది సావిత్రి తల్లి దండ్రులు అల్లుడు, కూతుర్ని చూచి ఆనంద పరవశులయ్యారు రామారావు తల్లి తన కుమారుని రాక తెలుసుకొని ఆనంద భాష్పములతో వచ్చి కోడలిని కొడుకును ఆశీర్వదించి కౌగిట చేర్చుకుంది. ఆనాడు పది సంవత్సరములనుండి కొరత బడిన కళాకాంతులు ఆ యింట్లో వెల్లివిరిసినవి

## స్వప్నవాసి

అనువాదం — శ్రీ ఆర్ సోమసుందర్

నా స్వప్నాంబరమున తేలిపోవు సంధ్యామేఘం నీవు ప్రేమాభిలాషలతో సదా నిన్ను చిత్రింతును, నిన్నలంకరింతును.

నా యనంత స్వప్నలోకవాసా! నీవు నావాడవు .. నీవు నా వాడవు!

నా సాంధ్య గానాల మూర్తీ! నా హృదయాకాంక్ష ప్రదీప్తతో నీచరణ కమలాలు అరుణ రాగమును పొందినా

నా వే[illegible] మదిరాస్వాదనంతో నీ అధరములు అత్యంత మధురతను బడసినాయి.

నా వివిక్త స్వప్నవాసా! నీవు నావాడవు .. నీవు నావాడవు!

నాసిరావలోక నాగాధ సంచారీ! నాక్రోశ్క-నీడ నీనేత్రములను నైల్యమ్మొనర్చింది.

ప్రేమైకమూర్తీ! నాగాన జాలమందు నిన్ను పట్టి బంధించినాను.

నా అమర స్వప్నవాసా! నీవు నా వాడవు .. నీవు వాడవు!

[రవీంద్రుని 'తోటమాలి' నుండి]